# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-03-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ఈ రోజు ప్రారంభింస్తారు.**

**2. ఆంధ్రప్రదేశ్ లో మూలపేట పోర్టు గణనీయంగా అభివృద్ధి చేందనుదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**3. ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల ఉద్యోగల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.**

**4. ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లాను అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులంతా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**

**5. ఏడాదిలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.**

==========================

రాష్ట్రంలోని దివ్యాంగులకు ఎపిఎస్ఆర్టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ఈ రోజు నుంచి అమలు చేయనుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈ ఉదయం ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా దివ్యాంగులకు 'స్త్రీ శక్తి' పథకం వర్తించే బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వికలాంగులందరికీ ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించింది. దివ్యాంగులతో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు పేర్కొంది. పథకం కింద 11.16 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం లభిస్తుందని పేర్కొంది. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా 207 కోట్ల రూపాయల సబ్సిడీ అందించనున్నట్లు తెలిపింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో మూలపేట పోర్టు గణనీయంగా అభివృద్ధి చెందనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నౌపాడ సాల్ట్ ఫ్యాక్టరీకి చెందిన సుమారు 385 ఎకరాల ఉప్పు భూములను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదిలీ చేసేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పోర్టు అభివృద్ధికి దోహదపడుతుందని

వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సాధికారత దిశగా ఈ కీలక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఓడరేవులు పురోగతికి చోదక శక్తిగా ఉంటూ, వికసిత్ భారత్‌కు దోహదపడాలన్న ప్రధాన మంత్రి దార్శనికతకు అనుగుణంగా, మూలపేట ఓడరేవు ఇప్పుడు ఒక కీలక కేంద్రంగా ఆవిర్భవించడానికి సిద్ధంగా ఉందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల ఉద్యోగల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కార్యరూపం దాల్చేందుకు అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డు కార్యాలయాన్ని ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

వాయిస్…32

---------------------------

ఏలూరు జిల్లాను అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులంతా సమిష్టిగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్ లో నిన్న జిల్లాలోని ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మంత్రి పాత్రికేయుల తో మట్లాడుతూ..

వాయిస్…32

---------------------------

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు పురస్కారాలను ప్రకటించింది. ఇందులో భాగంగా మొత్తం 164 మందిని పురస్కారాలకు ఎంపిక చేసింది. ప్రతిష్టాత్మకమైన 'కళారత్న' అవార్డులకు 40 మందిని ఎంపిక చేయగా, 'ఉగాది విశిష్ట పురస్కారాల'కు వివిధ రంగాలకు చెందిన మరో 124 మందిని ఎంపిక చేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. 'కళారత్న' పురస్కార గ్రహీతల్లో సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద కళల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన కళాకారులు ఉండగా, ఉగాది పురస్కారాలు పొందిన వారిలో కవులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

---------------------------

రాష్ట్రంలోని ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందనేది లెక్కలతో సహా చెబుతామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై చర్చలో ఆయన నిన్న మాట్లాడారు. ఒక్క ఏడాదిలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేసినట్లు భట్టి విక్రమార్క పేర్కొంటూ..

వాయిస్..29

---------------------------

నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు త్వరలో 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించనునట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఏర్పాటు చేయబోయే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ పై చేనేత కార్మికులకు అవగాహన సదస్సును నిన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ధర్మవరం పట్టు చీరలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

---------------------------

భారత దేశాన్ని రక్షణ పరంగా అభివృద్ధి చేయడంలో ఆయుధ కర్మాగారాలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేసుకుంటూ ఈరోజు ఆయుధ కర్మాగార దినోత్సవం నిర్వహిస్తున్నారు. భారత దేశం వలన పాలనలో వున్న సమయంలో 1801వ సంవత్సరం మార్చి 18 వ తేదీన కోల్కత్తాలోని కాస్సి పోర్ లో ఆర్డినెన్సు ఫాక్టరీనీ ఏర్పాటు చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఇదే రోజున ఈ కార్యక్రమం జరుగుతోంది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి .... జాతీయగీతాన్ని ఆలపించడం, ఆర్డినెన్సు ఫాక్టరీ ఉత్పత్తులను ప్రజలకు అవగాహన కలిగే రీతిలో ప్రదర్శించడం వంటి కార్యక్రమాలు ఈ రోజు నిర్వహిస్తారు.

---------------------------

ఉత్తర అంతర కర్ణాటక నుంచి దక్షిణ అంతర కర్ణాటకకు, అంతర తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకూ సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని అమరావతిలోని భారత వాతావరణం కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, యానాంలలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్ర అధికారి ఎల్.నారాయణ పేర్కొంటూ..

వాయిస్..24

మరోవైపు తెలంగాణలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాదులోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================